క్లుప్తంగా

విశ్వరూప మహాసభ కరపత్రాల ఆవిష్కరణ

అర్వపల్లి : వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టి చట్టబద్ధత కల్పించాలని మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర కోశాధికారి చింత జాన్ విల్సన్‌మాదిగ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో నవంబర్ 7న జరిగే విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ అర్వపల్లిలో గురువారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టకపోతే బీజేపీ ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. విశ్వరూప మహాసభకు మాదిగలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు దామెర్ల లాలయ్య, జిల్లా కోశాధికారి బాలయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఇటికాల చిరంజీవి, దోసపాటి వీరు, కృష్ణ, చెరుకు అల్లయ్య, గడ్డం పవన్, ఉమేష్, సాయికిరణ్, ప్రవీణ్, అశోక్, అంజి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు 34 అసెంబ్లీ టికెట్లు ఇవ్వాలి



మాట్లాడుతున్న తండు శ్రీనివాస్‌యాదవ్

భానుపురి : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు 34 అసెంబ్లీ టికెట్లు ఇవ్వాలని, సూర్యాపేట నియోజకవర్గం బీసీలకు కేటాయించాలని పీసీసీ ఓబీసీ విభాగం వైస్ చైర్మన్ తండు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం తన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉదయ్‌పూర్ డిక్లరేషన్ ప్రకారం తెలంగాణలోని ప్రతి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో బీసీలకు రెండు అసెంబ్లీ టికెట్లు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బెంజారపు రమేష్ గౌడ్, సీనియర్ నాయకులు గుంటి సైదులు, గంజికుంట్ల గోపీనాథ్, పంతం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్స్ అసోసియేషన్ చైర్మన్‌గా చంద్రశేఖర్



అర్వపల్లి : తుంగతుర్తి నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ చైర్మన్‌గా రామన్నగూడెనికి చెందిన పాస్టర్ కేలోతు చంద్రశేఖర్ ఎన్నికయ్యారు. గురువారం అర్వపల్లిలో నియోజకవర్గ పాస్టర్ల సమావేశాన్ని నిర్వహించారు. చంద్రశేఖర్‌ను చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

బీఎస్పీలో పలువురి చేరిక



కండువాలు కప్పి బీఎస్పీలోకి ఆహ్వానిస్తున్న వట్టె జానయ్యయాదవ్

భానుపురి : బహుజనుల రాజ్యస్థాపనకు ప్రజలంతా ఏకం కావాలని బీఎస్పీ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్యయాదవ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని బీఎస్పీ కార్యాలయంలో 30వ వార్డు హైటెక్ కాలనీకి చెందిన దాదాపు 100మంది బీఆర్‌ఎస్ నాయకులు ఎల్గూరి మల్సూర్‌గౌడ్ ఆధ్వర్యంలో బీఎస్పీలో చేరారు. ఈ సందర్భంగా వట్టె జానయ్య వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ పార్టీ అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మంగలి సత్తయ్య, ముక్కిడి వెంకన్న, సైదులు, బోయపల్లి ముత్తయ్య, పిడమర్తి నాగమణి పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయం



మాట్లాడుతున్న నాతాల రాంరెడ్డి

పెన్‌పహాడ్ : బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం టీడీపీ కృషి చేస్తుందని సూర్యాపేట టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నాతాల రాంరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన టీడీపీ మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం పలువురు నాయకులను టీడీపీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు శెట్టిపల్లి సైదులు, రాయిరాల వంశీ, ధరావత్ వెంకన్న నాయక్, గాజుల వెంకన్న, లక్ష్మీనారాయణ, కొండమీది గోవింద్, అలీ తదితరులు పాల్గొన్నారు.

అధిక మెజార్టీ అందించాలి

మోతె : బొల్లం మల్లయ్యయాదవ్‌ను కోదాడ ఎమ్మెల్యేగా అధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శీలం సైదులు కోరారు. గురువారం సిరికొండలో నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. అనంతరం బూత్ స్థాయి, వార్డుల స్థాయి కమిటీలను నియమించారు. ఈ సమావేశంలో ఏలూరు వెంకటేశ్వర్‌రావు, మాజీ ఎంపీపీ ఆరె లింగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మద్ది మధుసూదన్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



తిరుమలగిరి : తొండ గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ రమణారెడ్డి



ఆత్మకూరులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు



తుంగతుర్తిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ యాదగిరిరెడ్డి

తిరుమలగిరి : రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని తిరుమలగిరి తహసీల్దార్ రమణారెడ్డి కోరారు. గురువారం తొండ, వెలిశాల, మామిడాల, జలాల్‌పురం, బండ్లపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ రకానికి రూ.2203, బీ గ్రేడ్ రకానికి రూ.2183 చెల్లిస్తుందని తెలిపారు. రైతులు ధాన్యంలో 17 శాతంలోపు తేమ ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వెంకట్ రెడ్డి, ఏపీఎం సైదయ్య, సీసీలు విజయలక్ష్మి, యాదగిరి, లక్ష్మణ్‌నాయక్, సంధ్య, మల్లేష్ పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : మండల వ్యాప్తంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏపూరు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం సంఘం సీఈఓ లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు గాను అధికారుల ఆదేశాల మేరకు నెమ్మికల్, ఆత్మకూర్ (ఎస్), రామన్నగూడెం, రామోజీతండా గ్రామాల్లో కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఏఈఓలు శివమూర్తి, శైలజ, సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ యాదగిరిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భీంసింగ్, సీఈఓ వెంకటేశ్వర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : ప్రభుత్వం గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, మండల వ్యవసాయ అధికారి రావి శశిధర్‌రెడ్డి కోరారు. గురువారం పర్సాయపల్లి, జాజిరెడ్డిగూడెం, కాసర్లపహాడ్, సూర్యానాయక్‌తండా, ఉయ్యాలవాడ, కుంచమర్తి, బొల్లంపల్లి తదితర గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. రైతులు ధాన్యంలో తేమశాతం 17ఉండేలా చూసుకోవాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఏపీఎం మల్లేష్, సీసీలు పద్మావతి, నగేష్, చందు, వీఓఏలు సుజాత, సురాంభ, లక్ష్మి, పద్మ, లింగమల్లు, నిర్వాహకులు చంద్రమ్మ, ఏసుమణి, సరిత, అమృత, సంధ్య, అంజమ్మ, ఉపేందర్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

నాగారం : రైతులు ఐకేపీ కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని తహసీల్దార్ వి.బ్రహ్మయ్య అన్నారు. గురువారం మండలంలోని నాగారం, పసునూర్, పస్తాల, ఫణిగిరి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఐకేపీ నిర్వాహకులు ధాన్యం తూకాలు సక్రమంగా నిర్వహించాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శోభారాణి, సీసీ రామయ్య, ఐకేపీ నిర్వాహకులు విజయ, ధనమ్మ, షర్మిల, కనకం స్నేహలత, సువర్ణ, రైతులు కనకం ఎల్లయ్య, శ్రవణ్, పొదిల ఉప్పలయ్య పాల్గొన్నారు.

మద్దిరాల : రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ అమీన్‌సింగ్ అన్నారు. గురువారం మండల కేంద్రం, కుంటపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సరోజ, ఏఓ వికాస్ పాటిల్, ఏపీఓ గుండు వెంకన్న, ఏపీఎం మైసయ్య, సీసీ నాగార్జున్, వీఓఏ పాల్గొన్నారు.



అర్వపల్లి : పర్సాయపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ శ్రీనివాసులు



నాగారంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ బ్రహ్మయ్య



మద్దిరాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ అమీన్‌సింగ్

కిషోర్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



తుంగతుర్తి : మాట్లాడుతున్న సీతయ్య

తుంగతుర్తి : తుంగతుర్తి నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ గెలుపే లక్ష్యంగా బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. గురువారం రావులపల్లి గ్రామంలో నిర్వహించిన బీఆర్‌ఎస్ బూత్ కన్వీనర్లు, వార్డు ఇన్‌చార్జ్‌ల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు కేతిరెడ్డి గోపాల్‌రెడ్డి, ప్రసాద్, మనోజ్, బాలాజీ, సోమయ్య, సురేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌కు అత్యధిక మెజార్టీ అందించాలని రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్ అన్నారు. గురువారం కుంటపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా నాయకులు గుడ్ల వెంకన్న, గ్రామశాఖ అధ్యక్షుడు పొన్నం పెద్ద గండయ్య, కుందూరు నర్సింహారెడ్డి, గుండ్ల నాగయ్యగౌడ్, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు గోల్కొండ మల్లేష్ పాల్గొన్నారు.

నాగారం : బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లి మూడోసారి పార్టీ గెలుపునకు కృషి చేయాలని రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్య గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మంత్రి జగదీష్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన బూత్‌స్థాయి సమావేశంలో మాట్లాడారు. కార్యకర్తలు సమష్టిగా పనిచేసి ఎమ్మెల్యే గాదరి కిషోర్ గెలుపునకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ కూరం మణివెంకన్న, చిప్పలపల్లి సోమయ్య, ఎల్క సైదులు, ముత్యంరెడ్డి, కన్నెబోయిన భద్రయ్య, చిప్పలపల్లి రాములు, దేవరకొండ మురళీ, చిప్పలపల్లి మల్లేష్, ఉపేందర్, బందారపు వెంకన్న, బూత్ ఇన్‌చార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.



మద్దిరాల : మాట్లాడుతున్న ఎస్‌ఏ.రజాక్



నాగారంలో మాట్లాడుతున్న అంబయ్యగౌడ్

ఇంద్రసేనారెడ్డికి సన్మానం



హైదరాబాద్‌లో నల్లు ఇంద్రసేనారెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న పేరాల పూలమ్మ

అర్వపల్లి : తుంగతుర్తి మండలం గానుగుబండ వాసి అయిన నల్లు ఇంద్రసేనారెడ్డి త్రిపుర గవర్నర్‌గా నియమితులు కావడంతో గురువారం హైదరాబాద్‌లో తుంగతుర్తి నియోజకవర్గ బీజేపీ నాయకులు ఆయనను కలిసి ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య, బీజేపీ సీనియర్ నాయకుడు నల్లు దుశ్యంత్‌రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంద్రసేనారెడ్డికి గవర్నర్ పదవి రావడం ఈ ప్రాంతానికి గొప్ప విషయమని అన్నారు.

త్రిపుర గవర్నర్‌గా నియామకంపై హర్షం

తుంగతుర్తి : త్రిపుర గవర్నర్‌గా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే నల్లు ఇంద్రసేనారెడ్డిని నియమించడం హర్షణీయమని బీజేపీ మండల ఉపాధ్యక్షుడు కత్తుల నరేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో మధు, ప్రశాంత్, నవీన్, సాయికృష్ణ, వెంకన్న, అనిల్ ఉన్నారు.

నాగారం : తుంగతుర్తి ప్రాంతానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే నల్లు ఇంద్రసేనారెడ్డి త్రిపుర రాష్ట్ర గవర్నర్‌గా నియమితులు కావడం పట్ల ఈటూరు గ్రామానికి చెందిన బీజేపీ జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలు, మాజీ జెడ్పీటీసీ పేరాల పూలమ్మ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని నల్లు ఇంద్రసేనారెడ్డి నివాసంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజలను మోసం చేసేందుకు మళ్లీ హామీలు

తుంగతుర్తి : అధికార పార్టీ మళ్లీ రకరకాల వాగ్దానాలతో ప్రజలను మోసం చేసేందుకు వస్తోందని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. బీఆర్‌ఎస్ పార్టీ కేజీ టు పీజీ ఉచిత విద్య అని చెప్పి నేడు ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తోందన్నారు. దళిత, బీసీ బంధు పథకాలు అధికార పార్టీ నాయకులకే ఇస్తున్నారని తెలిపారు. కేంద్రంలోని బీజేపీకి ఎలక్షన్లు వచ్చినప్పుడే ఇతర దేశాలతో సరిహద్దు వివాదాలు గుర్తుకు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా నాయకులు పేర్ల నాగయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వేర్పుల లక్ష్మయ్య, భూక్యా రాంజీ, సట్టు నర్సయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

బీఆర్‌ఎస్ నాయకుడు మృతి

అర్వపల్లి : మండల పరిధిలోని సూర్యానాయక్‌తండాకు చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు లునావత్ చంద్రునాయక్ గురువారం అనారోగ్యంతో మృతిచెందారు. ఈ సందర్భంగా మృతుడికి ఆ పార్టీ జిల్లా నాయకుడు మన్నె లక్ష్మీనర్సయ్యయాదవ్, స్థానిక సర్పంచ్ లునావత్ స్వాతిరవీందర్ నాయక్‌లు నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఎంపీటీసీ బిక్కునాయక్, లునావత్ సంజీవ, వీరయ్యనాయక్, వీరయ్య, శ్రీను, బీమా, సుక్యానాయక్ తదితరులు ఉన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని ధర్మాపురం గ్రామానికి చెందిన బొల్లికొండ నాగరాజు ఇటీవల మృతి చెందాడు. అతడు మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న టెన్త్ బ్యాచ్ స్నేహితులు బాధిత కుటుంబానికి గురువారం రూ.33వేల ఆర్థికసాయం అందజేశారు. అనంతరం మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సురేందర్‌నాయక్, బత్తిని శ్రీను, నగేష్, రాము, కోటేశ్వర్‌రావు, పరిపూర్ణచారి, సైదులు, మెలుగూరి వెంకన్న, వెంకటేశ్వర్లు, జాని, పిచ్చయ్య, దొంగరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

బొల్లికొండ నాగరాజు కుటుంబాన్ని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి పరామర్శించారు. అనంతరం మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బచ్చుపల్లి నాగేశ్వర్‌రావు, బెల్లంకొండ శ్రీరాములు, యాట ఉపేందర్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి సమన్వయంతో కృషి చేయాలి



సభలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

నాగారం : ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ కూరం మణివెంకన్న అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఆయాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల కోర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యారాల రాంరెడ్డి, తహసీల్దార్ వి.బ్రహ్మయ్య, ఎంపీడీఓ గాలి శోభరాణి, ఏఓ గణేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ చందన, పీఆర్ ఏఈఈ రవి తదితరులు పాల్గొన్నారు.

24న దసరా వేడుకలు జరుపుకోవాలి



మాట్లాడుతున్న వేణుగోపాలాచార్యులు

భానుపురి : దశమి తిథి ప్రధానంగా ఉన్న ఈ నెల 24న మంగళవారం విజయదశమి పండుగను నిర్వహించుకోవాలని సూర్యాపేట ప్రధాన దేవాలయాల అర్చకులు తెలిపారు. గురువారం పట్టణంలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. హిందువులకు ఎంతో పెద్ద పండుగ విజయ దశమిని 23న నవమి తిథిలో ఎలా నిర్వహిస్తారని తెలిపారు. విజయదశమి అంటేనే దశమి తిథిలో చేయాలని.. సూర్యోదయం సమయంలో ఏ తిథి ఉంటే ఆ తిథినే ప్రమాణికంగా తీసుకుంటామని తెలిపారు. ఈ నెల 24న సూర్యోదయం సమయంలో దశమి తిథి ఉందన్నారు. అందుకే దశమి తిథి ఎక్కువగా ఉన్న 24న దసరా పండుగ నిర్వహించుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ విషయమై 24న విజయదశమి పండుగ నిర్వహించాలని కోరుతూ అధికారులకు, ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేయనున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాల చార్యులు, మురళీధర్ ఆచార్యులు, రామానుజ చార్యులు, శ్రీధర చార్యులు, దరూరి సింగారాచార్యులు, రాఘవాచార్యులు, సంకర్షణ చార్యులు, రామానుజాచార్యులు, శ్రీహరిఆచార్యులు, ఫణి కుమార్ ఆచార్యులు, మరింగంటి శరత్‌చంద్ర, శ్రీనాథ్ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

29న జరిగే సీఎం సభకు తరలిరావాలి



అర్వపల్లి : మాట్లాడుతున్న సోమేష్‌గౌడ్



తిరుమలగిరి : కేఆర్‌కే తండాలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

అర్వపల్లి : తిరుమలగిరిలో ఈ నెల 29న జరిగే సీఎం కేసీఆర్ సభకు బీఆర్‌ఎస్ శ్రేణులు భారీగా తరలిరావాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యుడు గుండగాని సోమేష్‌గౌడ్ కోరారు. తిరుమలగిరిలో సభ విజయవంతానికై గురువారం అర్వపల్లిలో బీఆర్‌ఎస్ మండల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామం నుంచి బూత్ స్థాయిలో ప్రజలు హాజరయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జిల్లా నాయకుడు మొరిశెట్టి ఉపేందర్, బైరబోయిన రామలింగయ్య, పులిచర్ల ప్రభాకర్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గోసుల విజయ్, పొట్టిపాక సైదులు, బూత్‌కమిటీ సభ్యులు, గ్రామశాఖల అధ్యక్షులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : 29న తిరుమలగిరిలో జరిగే కేసీఆర్ సభను జయప్రదం చేయాలని మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ అన్నారు. గురువారం గుండెపురి, కేఆర్‌కే తండాల్లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను ప్రజలందరికీ వివరించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో దూపటి రవి, తిరుమని యాదగిరి, యాకూబ్‌నాయక్, సురేందర్, బత్తుల శ్రీను, వేణుగోపాల్‌రెడ్డి, స్టాలిన్, సర్పంచ్‌లు పాక రేణుకవెంకన్న, లకావత్ శ్రీను, నర్సింహారెడ్డి, రమేష్, పొన్నం వెంకన్న, చారి, దాచేపల్లి వెంకన్న, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ధర్మానికి, అధర్మానికి మధ్య పోరాటం



మాట్లాడుతున్న సంకినేని వెంకటేశ్వరరావు

దురాజ్‌పల్లి : రాష్ట్రంలో ప్రస్తుతం జరిగే ఎన్నికలు ధర్మానికి, అధర్మానికి మధ్య పోరాటమని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సూర్యాపేట నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. ఎన్నికల ప్రచారం ప్రారంభంలో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ మునిగిపోయే నౌక అన్నారు. బీఆర్‌ఎస్ పాలనలో సూర్యాపేట అవినీతి, అక్రమాలు, భూ కబ్జాలు, గంజాయి, ఇసుక మాఫియాకు అడ్డాగా మారిందని తెలిపారు. ఈ ఎన్నికల్లో సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు తనను తప్పక ఆదరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి సంకినేని వరుణ్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు గజ్జల వెంకటరెడ్డి, పాలగాని ధనుంజయ్ గౌడ్, చల్లమళ్ల నరసింహ, కౌన్సిలర్లు పల్స మహాలక్ష్మి, కట్కూరి కార్తీక్‌రెడ్డి, సుమీల సుసిందర్ రెడ్డి, కర్నాటి కిషన్, సలిగంటి వీరేందర్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్, కాంగ్రెస్ అవినీతి పార్టీలు

సూర్యాపేట రూరల్ : బీఆర్‌ఎస్, కాంగ్రెస్ అవినీతి పార్టీలని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. గురువారం రాముల తండాలో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. సీఎం కేసీఆర్ కొత్తవేషంలో గృహలక్ష్మి పథకం పేరుతో వస్తున్నాడని అన్నారు. ఎన్నికలు రాగానే సీఎం కేసీఆర్‌కు పథకాలు గుర్తుకు వస్తాయని తెలిపారు. బీఆర్‌ఎస్ నాయకులకే ప్రభుత్వ పథకాలు వర్తింపజేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు సీఎం కేసీఆర్ ప్రకటించిన హామీలు ఏ ఒక్కటి నెరవేరలేదన్నారు. విద్యా, ఉపాధి అవకాశాలు రావాలంటే రాష్ట్రంలో, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రావాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్నాటి కిషన్, శశి, సత్యనారాయణ, రమేష్, సురేందర్, శివ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయాన్ని కాంక్షిస్తూ పూజలు

అర్వపల్లి : రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని, సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందాలని జాజిరెడ్డిగూడెంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి విగ్రహం వద్ద మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, పీఏసీఎస్ డైరెక్టర్ శిగ నసీర్‌గౌడ్ గురువారం కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేశారు. సూర్యాపేటలో మాజీ మంత్రి దామోదర్‌రెడ్డికి టికెట్ రావాలని కోరారు. కార్యక్రమంలో దుర్గామాత అసోసియేషన్ సభ్యులు కీర్తి చందర్, క్రాంతి, శేఖర్, రాము, నరేష్, బన్ని, సతీష్, సోమశేఖర్, విక్రం, బాను, రంజిత్, శేఖర్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీఆర్ సారథ్యంలో విజయం ఖాయం

మద్దిరాల : ఉమ్మడి జిల్లాలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డికి పూర్తి బాధ్యతలు అప్పగిస్తే అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాడని ఆ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు నాగెల్లి అరుణ్‌కుమార్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అత్యంత సీనియర్ నాయకుడు ఆర్డీఆర్ అన్నారు. ఈ సమావేశంలో ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు బర్పటి ఉపేందర్, తాళ్లపెల్లి సురేష్, తీగల వెంకన్న, సోమేశ్వర్‌రావు, సందీప్‌రావు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

అవినీతి బీఆర్‌ఎస్‌కు బుద్ధిచెప్పాలి



పార్టీలోకి ఆహ్వానిస్తున్న పటేల్ రమేష్‌రెడ్డి

భానుపురి : అవినీతి, నియంత పాలన సాగిస్తున్న బీఆర్‌ఎస్‌కు ప్రజలు బుద్ధి చెప్పాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని 22వ వార్డు మాజీ కౌన్సిలర్ తండు శ్రీనివాస్‌గౌడ్‌కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. 10 ఏళ్ల కేసీఆర్ పాలనలో ప్రజలంతా అష్టకష్టాలు పడ్డారని, ఏ పథకాన్ని చూసినా అవినీతి, బంధుప్రీతి మాత్రమే మిగిలిందన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ప్రజలంతా ఎదురు చూస్తున్నారని, ఈ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముదిరెడ్డి రమణారెడ్డి, షఫీఉల్లా, వెలుగు వెంకన్న, నామా ప్రవీణ్, స్వామినాయుడు, వల్దాసు దేవేందర్, కృష్ణ, దొంతిరెడ్డి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు

తిరుమలగిరి : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గురువారం దుర్గామాత మహా చండీ దేవిగా దర్శనమిచ్చారు. మండపంలోని విగ్రహం వద్ద మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.


నాగారం : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండలంలోని మాచిరెడ్డిపల్లి గ్రామంలో దుర్గామాత విగ్రహం వద్ద భక్తులు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శీల స్వరూపకృష్ణమూర్తి, శీల కుమార్, శ్రావణి, శీల అవిలయ్య, భాగ్యమ్మ పాల్గొన్నారు.

మద్దిరాల : మండల పరిధిలోని గ్రామాల్లో కనకదుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. గురువారం మామిండ్లమడవ గ్రామంలో అక్షరయూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద అన్నదానం ఏర్పాటు చేశారు.

అర్వపల్లి : దేవీ శరన్నవరాత్రోత్సవాలు మండల వ్యాప్తంగా వైభవంగా జరుగుతున్నాయి. జాజిరెడ్డిగూడెంలో 2015–16 ఎస్‌ఎస్‌సీ బ్యాచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద గురువారం బోయపల్లి వీరసోములు–ధనమ్మ దంపతులు 500 మందికి అన్నదానం చేశారు.



తిరుమలగిరిలో పూజలు చేస్తున్న భక్తులు



అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో అన్నదానం..

కలంచర్ల లింగయ్య మృతి తీరని లోటు

ఆత్మకూర్ (ఎస్) : తుమ్మలపెన్‌పహాడ్ గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు కలంచర్ల లింగయ్య (85) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. దీంతో ఆయన మృతదేహానికి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కలంచర్ల లింగయ్య మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అన్నారు. లింగయ్య బాటలో యువత ప్రయాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మట్టిపెల్లి సైదులు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఎండీ జహీరుద్దీన్, బెల్లంకొండ మాణిక్యం, మోరపాక సైదులు, ఎరగాని అంజయ్య, మామిడి లింగయ్య, ఎరగాని సైదులు, పిడమర్తి నరసయ్య, ఉప్పుల మల్లయ్య, కలంచర్ల చంద్రయ్య, సమనయ్య పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్ కార్డుల పంపిణీ

నడిగూడెం : మండల పరిధిలోని శ్రీరంగాపురం గ్రామంలో పలువురికి మంజూరైన ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ కార్డులను గురువారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు, సీఎస్సీ కేంద్రం నిర్వాహకురాలు లక్ష్మి పాల్గొన్నారు.